Regd. No.
H. NL. 18
సంపుటి: 56
సంచిక: 14

జమీన్ రైతు

5-4-85
శుక్రవారం
12 పేజీలు
75 పైసలు.

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి

'భారతదేశం' - ఎన్టీఆర్ పగటికలలు!

(మా హైదరాబాదు విలేఖరి)

ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావు తలపెట్టిన భారతదేశం పార్టీ పట్ల తెలుగుదేశం పార్టీలో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతున్నట్లు తెలుస్తున్నది. రాష్ట్ర ప్రజలం తెలుగువారి ఆత్మగౌరవ ప్రాతిపదికగా పాలనచేస్తానని ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన రామారావు ఇటువంటి ప్రయత్నం చేయడం ఆత్మహత్యా సదృశ్యమని వారు హెచ్చరిస్తున్నారు. అయితే హితులు, సన్నిహితులు అస్తమానం ఎవరెంత చెప్పినా ప్రధాని పదవిపై కన్ను వేసిన ముఖ్యమంత్రి రామారావు మాత్రం "భారతదేశం" పెట్టితీరతానని తలకెలు వేస్తున్నారు; 1983 లో అధికారంలోకి వచ్చినప్పుడు రామారావుకు ప్రధాని పదవిపైన కేవలం ఆశమాత్రమే ఉండేది. ఏదో ఓనాటికి ప్రధానిని కాకపోతానా అని అనుకుంటుండేవారు. అయితే శ్రీమతి ఇందిరాగాంధీ మరణం సంభవించడం, పార్లమెంటు శాసనసభ ఎన్నికల్లోగెలిపించి రాష్ట్రప్రజలు తిరుగులేని అధికారాన్నికట్టబెట్టడంతో ఆయనకు ప్రధానిపదవి కాంక్ష ఎక్కువైందని అంటున్నారు, తాను దైవాంశసంభూతుడి నని ఈ దేశంలో ప్రధాని పదవి చేపట్టడానికి తనకు మించిన అర్హతగల వ్యక్తి మరొకడు లేడని ఆయన భావిస్తున్నారని తె దే వర్గాలవారు అంటున్నారు,

అయితే కాంగ్రెస్(ఐ) వ్యతిరేకతతో ప్రజలు గెలిపించినంతమాత్రాన అది తెలుగుదేశం ఘనతకాదని, రాష్ట్రంలో ఉద్దితెగరలేని రామారావు పరిపాలనకి ఓ పెద్దపని చేయాలని ప్రయత్నం వదలు మంచిదికాదని, ఆ విధంగాచేస్తే ప్రజల విశ్వాసాన్ని వమ్ముచేసినట్లేనని ఈనాడు పత్రికాధిపతి రామోజీరావు హెచ్చరిస్తున్నాడు ఆయన ప్రతినిధిగా తెలుగుదేశం పార్టీలో రామారావు తర్వాత స్థానంలోఉంటూ అధికారం చెలాయిస్తున్న ఉపేంద్రద్వారాకూడా ఇదే మాటను రామోజీరావు చెప్పిస్తున్నారని కాని రామారావు చెవికి ఇవేమి ఎక్కడంలేదని తెలుస్తున్నది. అ సెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన వెంటనే 'భారతదేశంపార్టీ'ని మే 28 తేదిన పెడతానని రామారావు ప్రకటించారు. అయితే ఉపేంద్రమాత్రం పార్టీ ఏర్పాటు 'మే'లో సాధ్యంకాదని ప్రకటించారు. కాని అందరిని ఆశ్చర్యపరుస్తూ రామారావు మే 28 న పెడతానని ఇటీవల ఢిల్లీలో మళ్లీ ప్రకటించడం రాజకీయ పరిశీలకులను ఆశ్చర్యపరచింది, ఉపేంద్ర ప్రకటనతో ఏర్పడిన గందరగోళాన్ని రామారావు తన ఢిల్లీ ప్రకటనతో మరింత ఎక్కువచేశారు. తీవి వి ఐ ట్టి భారతదేశంపార్టీ ఏర్పాటు విషయంలో ఉపేంద్ర చేసిన ప్రకటన రామారావుతో ముందుగా సంప్రదించి చేసిందికాదని భావిస్తున్నారు.

ఏదిఏమైనా భారతదేశంపార్టీ ఏర్పాటును రాష్ట్రంలో రామారావుతప్ప ఇంతవరకు సమర్థించినవారెవరూలేరు. ఈపార్టీ ఏర్పాటువల్లరామారావుకు లాభంకంటే నష్టాలేఎక్కువని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. స్పష్టమైన ఆలోచన అవగాహనలేకుండా ముఖ్యమంత్రి పార్టీ ఏర్పాటుగురించి ప్రకటించడం అందరిని విస్మయపరుస్తున్నది. ఇటీవల కర్ణాటకలో పార్లమెంటు ఎన్నికలలో ఓడి శాసనసభ ఎన్నికల్లోగెలిచి దేశవ్యాప్తంగా తనకంటే గొప్పపేరును రామకృష్ణ

హెగ్డే జాతీయ నాయకుడవుతాడని అసూయ?

హెగ్డే సంపాదించుకోవడమే రామారావు త్వరగా పార్టీ పెట్టడానికి ముఖ్యకారణమని అంటున్నారు. ఒకవైపున హెగ్డేకు గొప్ప పేరుప్రతిష్ఠలు రావడం మరొకవైపు కర్ణాటక రాజకీయాల్లో ఎక్కువకాలం వుండకుండా త్వరలో జాతీయరాజకీయాల్లో ప్రవేశిస్తానని ఆయన ప్రకటించడంతో ప్రధానిపదవికి తనతో ఎక్కడ పోటీ వస్తాడోనని రామారావు తీవ్రంగా ఆందోళన చెందుతున్నట్లుగా రాజకీయ వర్గాలవారు భావిస్తున్నారు. ఎన్. టి. రామారావుతో పోలిస్తే ప్రధానిపదవిలోకి రావడానికి, ఆ పదవిని చేపట్టడానికి రామకృష్ణహెగ్డేకే ఎక్కువ అవకాశాలు వున్నాయనిరాజకీయపరిశీలకులఅంచనా.

రామారావు జాతీయ రాజకీయాల్లోకి ఎగబాకితే ఆయనకు కాంగ్రెసేతర పార్టీల మద్దతు దొరకడం కష్టతరమే అవుతుంది, కాని రామకృష్ణహెగ్డే విషయం అలాకాదు. జాతీయరాజకీయాల్లో వుంటూ ప్రతిపక్ష పార్టీల నాయకులతో చక్కని సంబంధాలు నెలకొల్పుకున్నారని, ఉత్తరాదిని ఆకట్టుకోగల హిందీభాషా వాక్చాతుర్యం ఆయనకే వుందని అనుభవజ్ఞులు అంటున్నారు.

రామారావు ఎంతగా ప్రయత్నించినప్పటికి ఫరూఖ్ అబ్దుల్లాను, ఆయా పార్టీల్లో అసంతృప్తులైన నాయకులను మాత్రమే ఆకర్షించుకునే అవకాశాలున్నాయని అంటున్నారు. పైపెచ్చు భారతదేశం పార్టీ స్థాపనతర్వాత ఆ పార్టీ ప్రచారానికి రామారావు రాష్ట్రంవిడిచి దేశంపైపడితే ఆయన పదవికి ఎసరు తప్పదని రాజకీయపరిశీలకులు భావిస్తున్నారు. ఈవిధమైనప్రయత్నాలు తెలుగుదేశం పార్టీలోనుంచే ప్రారంభమయ్యే అవకాశాలున్నాయని గత అనుభవం దృష్ట్యా ఈసారి అటువంటి ప్రయత్నాలను అనుమానంరానిరీతిలో దిగ్విజయంగా నిర్వహిస్తారని వారు అంటున్నారు. —



ఫోన్స్: 6276
4918

నారాయణ కోచింగ్ సెంటర్

14-72 హరనాథపురం - నెల్లూరు-3.

1985 సంవత్సరం మే 19వ తేదీన జరుగు కామన్ ఎంట్రెన్స్ పరీక్షకు బి. ఇ., బి. టెక్ కోచింగ్ క్లాసులు ఏప్రిల్ 15 నుండి ప్రారంభం.

సీట్లు కావలసినవారు అడ్వాన్సుగా రు. 300/- లు, ఎం. ఒ. ద్వారాగాని, నేరుగాగానిచెల్లించి రిజర్వు చేసుకొనవలెను.

N. B. హాస్టల్ వసతి పరిమితంగా కలదు.

1984 సంవత్సరం ప్రవేశపరీక్షలలో విజయం సాధించిన మా విద్యార్థులు:
ఇంజనీరింగు : ఎస్. వి. యూనివర్సిటీ జోన్‌లో మొదటి రెండు ర్యాంకులు మా విద్యార్థులే సాధించారు.

ఎం. బి. బి. యస్. ప్రవేశపరీక్షలో రాష్ట్రంలో ప్రథముడుగా వచ్చిన చిరంజీవి విజయకుమారరెడ్డి(మార్కులు 147/150) మా విద్యార్థి. ఇంకా ఎందరో విద్యార్థులు పరీక్షలో విజయంసాధించారు. వారందరికి మా శుభాకాంక్షలు!

జె. వి. నారాయణమూర్తి,
కరస్పాండెంటు.

తెలుగు గంగ

రాజకీయ ఎండమావేనా?

తెలుగు గంగలో నిజంగా 'గంగ' వుందా? లేక అది రాజకీయ ఎండమావి కాబోతుందా?

ఒకవైపు కోట్లాది రూపాయల వ్యయంతో కాల్వనిర్మాణం జరుగుతున్నప్పుడు ఈ సందేహం వ్యక్తం చేయడం అసందర్భంగానూ, అవాస్తవంగానూ తోచవచ్చు. దురుద్దేశ్యంతో అపోహలు సృష్టించే యత్నంగాకూడా కనిపించవచ్చు. కాని మన రాష్ట్రంలో వున్న జలవనరులను, భగీరథ ప్రయత్నంగా జరుపుతున్న తెలుగుగంగకాల్వ ప్రయత్నాన్ని పోల్చిచెప్పి పరిశీలిస్తే, ఈ "భయం", ఈ సందేహం అర్థరహితం కాదని తెలుస్తుంది.

30 లక్షల మద్రాసు నగరవాసులు, అంతకు రెట్టింపుగా రాయలసీమవాసుల ఎండిన గొంతులలో, బీడువారిన నేలమీద ఏలుబడి ఆకాశంలేని నిక్కి చూస్తూ కలలుకన్న బంగారుకలలు. తెలుగుగంగ, అది ఎప్పటికీ కలగానే మిగిలిపోతుందా? లేక దృష్టికి ... అంతులేని గగనంలో ... ఎండమావిగా ... ఇప్పుడు ...

తెలుగుగంగ పథకానికి అవసరమైన నీటిలెక్కలు ... ఈ ప్రశ్నలు ... తెలుస్తుంది.

లెక్కల ప్రకారం కృష్ణలో అదనంగా చుక్కనీరు లేదు- అధికార్లు మాత్రం వరదలు చూపుతున్నారు- రాజకీయ స్వార్థంతో వాస్తవాలు దాచిపెడ్తున్నారా? నిజంగానే కాల్వలో నీరు పారుతుందా?

తెలుగుగంగకు దాదాపు 96 టీఎంసీల నీటిసరఫరాకు ... కృష్ణ నుంచి మద్రాసునగరానికి 15 టీఎంసీలు, వెలుగోడుకు 17 టీఎంసీలు, బ్రహ్మంగారి మఠం రిజర్వాయరుకు 17 టీఎంసీలు, శ్రీశైలం కుడికాల్వకు 20 టీఎంసీలు, కండలేరు రిజర్వాయరుకు 30 టీఎంసీల నీరు అవసరమవుతుందనే అంచనాతో ఈ రూపకల్పన జరిగింది.

కాని, వాస్తవంలో ఆంధ్రప్రదేశ్‌కు బచావత్ ట్రిబ్యునల్ చేసిన నీటిపంపకం ప్రకారం మనం ఈ కాల్వకు ఇవ్వగలిగింది కేవలం 5 టీ.ఎం.సి. ల కృష్ణ నీరే. అంతకుమించి మనకు ఇచ్చిన 800 టి ఎం సి ల నీటిలో ఒక్కచుక్క నేటికి మిగిలిలేదు.

1981 లో అప్పటి ముఖ్యమంత్రి పత్రికలకు ఇచ్చిన వివరణ ప్రకారం నాగార్జునసాగర్ (281), కృష్ణ డెల్టా (181.20), చిన్నచిన్న పథకాలు (116.26), కె సి కెనాల్ (39.90), శ్రీశైలం (33), తుంగభద్ర కాలువలు (62), జూరాల (17.84), రాజోలిబండ (15.90) లతో కలిసి కృష్ణనీరు వినియోగింపబడుతుంది.

తెలుగుగంగ పథకానికి ఈ నీరు అవసరం లేదని, వరదనీరు చాలునని ...

—రెండవ 6వ పేజీలో

పినాకిని తీరం

నాయుడుగారు తప్పుకోవచ్చు!

ఈ మాటంటే శ్రీ గంగపట్టపు తిరుపతినాయుడు నామీదకు లేచి కర్ర ఎత్తుతారు; నాకు తెలుసు. అయినా చెప్పవలసినమాట చెప్పక తప్పదు.

గత 20 తేదీ జరిగిన సమితి సమావేశం ఆయన తిరస్కరించినట్లు, పాక్షికంగా సమితులలో బడ్జెట్ తిరస్కరణ అధ్యక్షునిమీద అవిశ్వాసం క్రిందకురాదు. కాని తనకు అనుకూలంగా ఏడుమంది, ప్రతికూలంగా యూబై ఇద్దరు ఓటు చేయడం ఈ సందర్భంలో గమనార్హమైన విషయం. ఇది అవిశ్వాసం కాదు; అవమానం; చిన్న అవమానం కూడా కాదు, తల ఎత్తుకోడానికి వీలులేని అవమానం.

తిరుపతినాయుడుగారు ఆత్మాభిమానం గల వ్యక్తి. చిన్నమాటకుకూడా పడరు; అభిమానంకోసం ఎంత త్యాగమైనా చేస్తారు, ఎవరిని వదులుకోవలసివచ్చినా వదులుకుంటారు. పంతం- పట్టుదలలు మీసేదేమిటి అని ప్రశ్నిస్తే తక్షణం జవాబు చెప్పాను తిరుపతినాయుడు అని.

అటువంటి తిరుపతి నాయుడు గారు మొన్నటి అవమానాన్ని సహించి పూత ఉంటారా? నెల్లోర్‌జిల్లాలో ఇదిరెండవఅవమానం; మొన్నటి ఎన్నికల్లో వెంకయ్య నాయుడుగారి ఓటమి తన ఓటమేగదా. నాయుడుగారు ఏమిచేస్తారో చూడాలి; సమితి అధ్యక్షపదవి రాజీనామా గౌరవమైన సమితి నిర్వహించడంలో, లేక ఈ ఎనిమిది పదవిలోకూడా ప్రతికూలర్వుతో పూగిపోతూ పదవిలో కొనసాగుతారో చూడాలి. నాయుడుగారికి విశ్రాంతి గౌరవనీయమైన పని.

రిగ్గింగ్ అంటే?


రిగ్గింగ్ అంటే అదేదో విదేశీవస్తువనుకునేవాళ్లే మొన్నమొన్నటివరకు; దొంగఓట్లుదండడం అని తెలిసినతర్వాత ఇది నాటుసరుకేనని, 1952 నుంచీ సాంప్రదాయంగా వస్తున్నపద్ధతేనని అనిపించింది. మనదేశంలో ప్రజాస్వామ్యం వికసించే కొలదీ ఈ సాంప్రదాయమూ రాజకీయ పార్టీలకు రాజ్యాంగం ప్రసాదించిన హక్కుగా స్థిరపడిపోతున్నదా అనిపిస్తున్నది. "వేసిన తలుపు లు తేసిపెట్టాలా; మప్పలోపలకు ఎట్లావచ్చారు" అన్న తెలంగి బైరాగులాగుంది పరిస్థితి. జరుగుతున్న మన పోలింగ్ సిబ్బంది చూస్తుంటే! అవశేషాలు విజయవంతంగానే వుంటున్నది; కాని పేపెంటు మాత్రం చదిరోతున్నారు.

ఈసారి ఎలక్షన్ కమిషన్ ఎన్నికలకు ముందు ఒక ప్రకటన చేసింది, కొంతవైకాలానికి మించి పోలైన ఓట్ల మళ్ళీ పోలింగు జరుపుతామని ప్రకటించింది. అటువంటి పోలింగు కేంద్రాలు ఎక్కడా లేవా? ఎక్కడో ఎందుకు మన ...

—రెండవ 10వ పేజీలో

BUMPER REDUCTION

Rs. 1,100



Enjoy Colourful Colours Through

DYANORA COLOUR TV

Black & White, Portable Sets are also available from ready stocks.

Authorised Dealers :

Ramakrishna Electronics


TRUNK ROAD NELLORE.

Phone : 3919


AFTER SALES SERVICE GUARANTEED

7 Years Guarantee

POLAR



We are proud to Announce We stood State First in polar fans sales



Authorised Dealers :

Ramakrishna Electronics

TRUNK ROAD — NELLORE-524 001

Phone : 3919

SUGUNA

అత్యుత్తమమైన మోటార్లు
సుగుణా
మన్నికగల పంపుసెట్లు,
సుగుణా
Phone: 5189 Res. 5898
M/s మూర్తి ఇంజనీరింగ్ కం.,
సుబేదారుపేటరోడ్డు, నెల్లూరు-1.

రాజేశ్వరి స్టీల్స్
హోల్‌సేల్ ఇనుపవ్యాపారము
డీలర్స్ : రాశి సిమెంటు
శివాలమహాల్ ప్రక్కన
నెల్లూరు - 524 003
ఫోన్: Off. 5738-5727
మావద్ద బార్‌స్టీల్స్, ఏంగిల్సు,
రౌండ్స్, సిమెంటు హోల్‌సేల్‌గా
సరసమైన ధరలకు లభించును.
వెంటనే సంప్రదించండి.

జమీన్‌రైతు

చెరకు తీపు; వడ్లు చేదా?

చెరకు టన్నుకు పదిహేను రూపాయల బోనస్ ప్రకటించారు ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు. మొత్తం అమ్మకపు రైతుకు టన్నుకు రూ 220 లు వస్తుంది. అయితే ఈ బోనస్ దాదాపు పూర్తయిపోయిన ఈ సీజనుకు వర్తించదు, వచ్చేసీజనునుండి అమలవుతుంది. చెరకురైతులకు ఈసహాయం ప్రకటించినందుకు రామారావుగారిని అభినందిస్తున్నాము.

ధాన్యానికి ధర లేకపోవడం, మార్కెట్ మందగించడంతో చక్కెర ఫ్యాక్టరీలున్నచోట రైతులు చెరకుసాగు చేయకున్నారు, కోవూరు చక్కెర ఫ్యాక్టరీ క్రింద కొన్ని గ్రామాలు గ్రామాలే చెరకు మయమైపోతున్నాయి. సాగవుతున్న మాగాణి విస్తీర్ణంతో పోలిస్తే చెరకు భూములు బహుస్వల్పమే. జిల్లాలో వరిపండే భూమి నాలుగైదు లక్షల ఎకరాలైతే, కోవూరు ఫ్యాక్టరీకి నాలుగువేల ఎకరాలలో వుత్పత్తి అయ్యే చెరకు సరిపోతుంది. చెరకుధర పెంచినందువల్ల ఆ నాలుగువేల ఎకరాల రైతులైనా లాభపడతారు; అది అందరికీ సంతోషదాయకమే.

కాని రైతాంగంలో అత్యధికభాగానికి జీవనాధారమైన వరి తదితర వుత్పత్తులవిషయంలో ప్రభుత్వం ఈమాత్రం ఔదార్యాన్నికూడా ప్రదర్శించలేకపోవడం దురదృష్టకరం, ఇందులో ముఖ్యంగా వరిసాగు నష్టదాయకంగా పరిణమించింది. డెల్టా ప్రాంతాల భూములు వరికితప్ప ఇతరపంటలకు అన్నివిధాల అనుకూలంగావుండవు. వరిసాగు రైతులపాలిట ఒకశాపంగా పరిణమించింది, అందువల్లనే రైతుక్రమంగా వరిసాగును విసర్జిస్తున్నారు, దానికి ప్రత్యామ్నాయాలనుగూర్చి ఆలోచిస్తున్నారు, కొందరు రైతులు విలువైన మాగాణిభూముల్లో యూకలిప్టస్, సుబాబుల్ వంటి అడవి, కర్రమొక్కలైనా, అధిక ఆదాయాన్నిచ్చే చెట్లసాగుకు దిగుతున్నారు, ఇది ప్రమాదకరమైన ధోరణి, దీనివల్ల ధాన్యోత్పత్తి తగ్గిపోతుంది; కొంతకాలానికి తిరిగి ఆహార ఎద్దడి క్లిష్టపరిస్థితులు దాపురిస్తాయి. అప్పుడు ఆందోళనపడితే లాభంలేదు; చేతులుకాలినతర్వాత ఆకులుపట్టుకుంటే ప్రయోజనంలేదు.

చెరకుకువలె ధాన్యానికికూడా ధరలో ప్రోత్సాహం కల్పించాలి; ధాన్యోత్పత్తి పట్ల రైతాంగంలో ఏర్పడిన నైరాశ్యాన్ని తొలగించాలి. ప్రభుత్వ విధానం చెరకంటే తీపు, వరి అంటే చేదుగా వుండకూడదు;

Dr. Sarvepalli Radhakrishnan
College of Commerce
Jawaharlal Road (Near V.R. College) NELLORE-3
COACHING FOR :
Pinakini Grameena Bank
Officers / Field Supervisors / Clerks
from 10-4-1985
Excellent Coaching by two experts who are qualified for interview twice, for
IAS (Preliminary)
Political Science and General Studies. Classes from 17-4-85. Candidates will be screened. Fee Rs.450/-
Bank Clerks (BSRB)
Last two batches on 10th & 17th April.
Reserve your SEAT to-day.
P. KRISHNA MURTHY
M. Com., I.C.W.A.I. [Inter]
Director of Studies.
Phone: 5199.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలువాయిలోనే స్థిరపరచాలి!

పొదలకూరు తాలూకా కలువాయిలో ఫిబ్రవరి 26 తేది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించబడింది కాని, దాన్ని జిల్లారుకు మార్చిందాలని ప్రభుత్వంలో పలుకుబడికలిగిన కొందరు విశ్వప్రయత్నం చేస్తున్నట్లుతెలిసి జిల్లారు గ్రామస్తుల ఆందోళన చెందుతున్నారు.

కలువాయి పదిహేనువేల జనాభా కలిగి, చుట్టూ ఇరవై గ్రామాలకుకూడా, జిల్లారు మూడువేలజనాభాకలిగిన మారుమూల గ్రామం, ఈ రెంటిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఏది అర్హంగా వుంటుందో నిష్పాక్షికంగా ఆలోచించమని ప్రభుత్వాన్ని, శాసనసభ్యులమ్మ కోరుతున్నాము.

ప్రస్తుతం కలువాయిలో ఎల్. ఎఫ్. డిస్పెన్సరీ వుంది. దాన్ని జిల్లారుకు మార్చి, ఆ గ్రామానికి వైద్యసౌకర్యం కల్పించవచ్చు. అంతేకాని ఎక్కువమంది ప్రజలకు వుపయోగకరమైన కలువాయి నుండి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని కదిలించవద్దని విజ్ఞప్తిచేస్తున్నాము.

—కె.వి. నరసింహారెడ్డి (జనతాపార్టీ).
ఎ. వేణుగోపాలరెడ్డి ఎం. ఎ., బి. ఎల్, (తెలుగు యువత) కలువాయి.

సినిమా హాళ్ళలో పారిశుద్ధ్యంలేదు!

నెల్లూరుపట్టణంలోని సినిమాహాళ్ళ పారిశుద్ధ్యాన్ని కొత్తగా పాటించడంలేదు, ముఖ్యంగా మరుగుదొడ్లు గలీజుగావుంటున్నాయి; లోపలికిపోతే కడుపులోపేగులు బయటకువస్తున్నాయి. రోజూ జనాలు ఆటలుప్రదర్శించే సినిమాహాళ్ళున్నాయి. అటువంటప్పుడు మరుగుదొడ్లకుఎంతరద్దీ వుంటుందో, ఎంతత్వరగా అపరిశుభ్రమైపోతాయో వూహించవచ్చు. న్యాయమైతే ప్రతిఆటకు శుభ్రంచేస్తే, ప్రేక్షకుల ఆరోగ్యానికి బాగుంటుంది. ప్రతిఆటకు కాదు, ప్రతిరోజుకూడాకాదు వారానికొకసారైనా శుభ్రపరుస్తున్నారా అనే అనుమానం కలుగుతున్నది. కనీసం రోజు కొకసారైనా మరుగుదొడ్లను శుభ్రపరచేటట్లు చూడవలసిందిగా యాజమాన్యం కోరుతున్నాను. మునిసిపల్ వారు ఒక కన్ను పర్యవేక్షించాలి, కాని వారు ఏమి చేస్తుంటారోమరి!

ఇదికాక చాలహాళ్ళలో సీట్లుకూడా సరిగావుండడంలేదు, చినిగి నాశనంగా వుంటున్నాయి, అంతేకాదు స్ప్రింగుల కమ్ములు బయటపడి ప్రేక్షకుల విలువైన గుడ్డలు చినిగిపోతున్నాయి; గుచ్చుకొని గాయపరుస్తున్నాయి, ఒక పేరు పొందిన ఏ. సి. థియేటర్లోకూడా సీట్ల స్థితి ఈవిధంగానే వుండటం ఆశ్చర్యం.

—పోరుమాళ్ళ వెంకటేశ్వరరావు. నెల్లూరు.

గ్రామ అసిస్టెంట్లుగా అర్హతగలవారికి పిలుపు

స్వర్గీయ... శివ్వ గ్రామాధికార్ల ఆశలమీద పన్నీళ్ళు చల్లింది. ఎన్నో సంసారాలు కూలిపోయి, కటిక దరిద్రం అనుభవిస్తున్నాయి. ఆశ పోయిన వుద్యోగాలు రావు. గ్రామ అసిస్టెంట్ల నియామకానికి తీసివేసిన గ్రామాధికారుల కుటుంబంలో అర్హులుంటే అటువంటివారి విషయం సానుభూతితోపరిశీలించవలసిందిగా కోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి సలహా ఇచ్చింది కాబట్టి వారికోసమైనా అంతో

కన జరపవలసివుంది.

దీనికి పాత పంపులు, పాత కాల్వ వర్గాలు పనికిరావు. వర్షపాతం రాను రానూ తొందిపోతున్నాయి. అందువల్ల

జనవాణి

యువప్రభుత్వంలో నవ మొక కొత్త పంపును ఏర్పాటు చేయకోవాలి ఆంద్ర కవ జరిపి అర్హులైనవారికి అసిస్టెంటు వుద్యోగాలు ఇప్పించేయడంకు తీవ్రమైన ఆందోళన జరపాలి!

కోడూరు -వడ్డూరు మాధవరావు

భయం నాస్తి!

ఎం. ఎల్. ఎ గా ఎన్నికైన శ్రీ జక్కా వెంకయ్యను అభినందిస్తూ మీకు రైతులు అయనఎన్నికకు ఆందోళన చెందుతున్నారని వ్రాశారు. కాని 28 సంవత్సరాల రామతమకుగు ముందు

బాగావుంది వెంకయ్యను సన్నిహితంగా ఎరిగినవాళ్లేగాబట్టి రైతులు ఆనందంగా అందోళనచెందడం అనవసరం అనిరావిస్తున్నారు.

వెంకయ్య సామ్యుడు, సజ్జనుడు, వ్యవసాయకుటుంబ సమ్మేళం సందర్భంలో సామరస్యమైలరి నపరించిచేవారు. బ్రిటీష్కాలం అన్నారెడ్డిగారితో రైతు కూలీలు పూర్తిజాంకుదలపడినప్పుడు, నేను వెంకయ్యగారిని తీసుకుపోయి రాజీచేసినప్పుడు, దామోదరుడుగు సంఘంలో అయన ఎన్నో మంచిపనులు చేశాడు. ఇప్పుడు ఆయనఆధ్వర్యంలోనే అక్కడ హైస్కూలు భవనం నిర్మాణమవుతున్నది. రైతులు వెంకయ్యమీదనిశ్వాసముంచి తమ సమస్యలు పరిష్కరించుకోవచ్చు.

కాకనూరు -ఎస్. వీరారెడ్డి

—

భారతీయ ఖాద్య నిగమ్

భారత ఆహార సంస్థ

జిల్లా కార్యాలయము, నెల్లూరు

తమ ధాన్యానికి సరియైన గిట్టుబాటుధర లభించని రైతులకు ఆలోచికంగా సహాయపడేందుకు భారత ఆహార సంస్థవారు ఈ క్రింది గోదాములలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు.

1. యఫ్. డి. ఆర్. డిపో స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు
2. వై. వి. డిపో, మైపాడురోడ్డు, నెల్లూరు
3. సెంట్రల్ వేర్‌హౌస్ గోదాములు, కోవూరు
4. రాజుపాళెం డిపో
5. కాకుటూరు డిపో
6. మద్దూరుపాడు (కావలి) డిపో
7. యఫ్. సి. ఐ. స్వంత డిపో, చిత్తూరు
8. రేణిగుంట డిపో
9. సెంట్రల్ వేర్‌హౌస్ గోదాములు, రేణిగుంట
10. తడుకు డిపో, చిత్తూరుజిల్లా
11. వడమాలపేట డిపో, చిత్తూరుజిల్లా

ఇవి కాకుండా అదనంగా (1) అల్లూరు. (2) ఇందుకూరుపేటగ్రామాలలో కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించబడ్డాయి,

ఆయా ప్రాంతాలలోని రైతాంగము F. C. I. ప్రమాణాలకు అనుగుణంగా వున్న తమ ధాన్యాన్ని ఆయా కేంద్రాలలో అమ్ముకొనవచ్చును.

F. C. I. ప్రమాణాలకు అనుగుణంగావున్న ధాన్యానికి ఈ క్రింది విధంగా ధరలు చెల్లించబడుతాయి.

1. సూపర్ ఫైన్ వెరైటీ	క్వింటాలు 1 కి	రు.	145/-
2. ఫైన్ వెరైటీ	,,	రు.	141/-
3. కామన్ వెరైటీ	,,	రు.	137/-

-పి. మోహన్‌రావు
జిల్లా మేనేజరు, నెల్లూరు.

శతవార్షికోత్సవానికి ప్రభుత్వ విలువైన బహుమతి

నెల్లూరు మునిసిపల్ కౌన్సిల్ రద్దు!

నెల్లూరు మునిసిపాలిటీకి నూరేళ్ళు నిండాయి, ఈ శతవార్షికోత్సవాన్ని వైభవంగా జరుపాలని కౌన్సిల్ అనుకొంటుండగా; దానికోసం ఓ సంవత్సరం బడ్జెట్‌లో నిధులు కూడా కేటాయించినట్లున్నారు. కాంగ్రెస్ తెలుగుదేశం ప్రభుత్వం శతదినోత్సవ కానుకగా మునిసిపల్ కౌన్సిల్ రద్దును బహూకరించింది. విలువైన బహుమతి; ద్వితీయశతాబ్ది నేపథ్యం నాడు కూడా ప్రస్తావించుకోదగిన చరిత్రాత్మకమైన సంఘటన ఇది.

మరొక విశేషం - గొప్ప విశేషం - తన 'ప్రజాస్వామ్య పునరుద్ధరణ' అనంతరం ఎన్.టి.ఆర్ అధికారాన్ని స్వీకరించి, రెండవసారి ముఖ్యమంత్రి అయిన తర్వాత చేసిన తొలి 'రద్దు' ఇది. రామారావుగారి ప్రభుత్వానికి రద్దుల రాజ్యమనే పేరుంది; ఆ కీర్తిని నిలబెట్టింది నెల్లూరు మునిసిపల్ కౌన్సిల్ రద్దు. ఇందులో చారిత్రాత్మక విశేషంకూడా ఒకటుంది: గత నాలుగు దశాబ్దాలలో 1942 క్విట్ ఇండియా ఉద్యమంలో మునిసిపల్ కౌన్సిల్ ఒకసారి బ్రిటిష్ ప్రభుత్వంచే సూపర్‌సీడ్ చేయబడినట్లు జ్ఞాపకం; స్వాతంత్ర్యానంతరం సూపర్‌సీడ్ కావడం ఇదే మొదటిసారి. వీటన్నిటికంటే విశేషం ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టుకోవడం కోసం పోరాటం జరిపి రాష్ట్రంలో అమాయకుల రక్తం పారిం



చైర్మన్ శ్రీ రామ మాలకొండయ్య

రామ రామ హరేరామ!



వైస్‌చైర్మన్ ఆనం వివేకానందరెడ్డి

వ్రతం ఫలించిందా?

> రద్దును హర్షించదమా?
>
> రద్దువల్ల అవినీతి రద్దవుతుందా?
>
> రద్దువల్ల పౌరులకు ప్రయోజనమా?

చిన 'అన్న'గారు ప్రజలచేత ఎన్నుకోబడిన కౌన్సిల్‌ను ఒక్క కలం పోటుతో నిలువునా హత్యచేయడం.

మునిసిపల్ కౌన్సిల్ రద్దును అందరూ సంతోషపడుతుంటే, మీరు విస్తారంగా వ్యాఖ్యానిస్తారేమిటి అని మీరు ప్రశ్నించవచ్చు. మాకూ సంతోషమే; కాని ఎదుర అన్నాయని ఇంటికి నిప్పుపెట్టడమేనా నివారణమార్గం? అవినీతి నిరోధానికి కౌన్సిల్ రద్దేనా పరిష్కారమార్గం? రద్దుకు అవినీతే పరిష్కారమార్గమైతే, ప్రభుత్వ శాఖల్లో ఏది రద్దుకు అర్హం కాకుండా నిలుస్తుందో చెప్పండి? ఏ రాజకీయవాది, ఏ అధికారి రద్దుకు అతీతులవుతారు? రద్దుకాదు మార్గం; అవినీతిని నిరోధించాలి; అవినీతిపరుల్ని బహిష్కరించాలి; అదే ఉత్తమమైనమార్గం, రామారావుగారే చెప్పుతున్నట్లు అవినీతి, అవినీతిపరులపాలిట ప్రభుత్వం "యముండు" అయివుండాలి. అంతేకాని టరమ్ కాకముందే కౌన్సిల్‌ను రద్దుచేయడమనేది ప్రజాస్వామ్యవిహితమైన కార్యంకాదు. కౌన్సిలర్లలో ఉండే ఏ ఒకరిద్దరినో మినహాయిస్తే, పార్టీ వర్గరహితంగా అందరూ వాహినీవారి పెద్దమనుషులైనపుడు, ఆరోపించేవారు, ఆరోపణలకు గురికాబడినవారు ఎవరు? అవినీతి ఆరోపణల మీదనే ఈ రద్దు జరిగిఉంటే, అది ఎప్పుడుకాదు జరిగివుండవలసింది; ఏ కొమ్ముదివాసాల్ప్రతిమో జరిగివుండాలి; ఏనాడో జరగవలసింది ఈనాడు జరిగిం

దంటే, ఆరోపణల వస్త్రం పట్టుకొనిచిన వైస్‌చైర్మన్ శ్రీ ఆనం వివేకానందరెడ్డిగారే దానిమీద చర్యలు తీసుకుంటుందని ఆశపడుతున్న తర్వాత, అవిశ్వాసమే మరచిపోయిన తర్వాత ఈ చర్య జరిగిందంటే ప్రత్యేక కారణమేదైనా వుందా అనే అనుమానం కలుగుతుంది.

దానికి తగినట్లు నెల్లూరులో ఇటీవలే ఒక పెద్ద కలకలరేగింది. "రాజ్యాంగేతర మైనర శక్తి" అంటుంటారే, అటువంటి ఒక శక్తి ప్రమేయం, ప్రధానం ప్రతివిషయంలో వుంటున్నదట. ఎన్నికలలో ఓడిపోయినవారు సాధారణంగా విరాశ్వాసంతో కొంతకాలంపాటు అజ్ఞాతంలో వుంటారు; కాని ఈ శక్తి మాత్రం ఎన్నికల ముందుకంటే విజృంభించిందని, ప్రతి అధికారిమీద ప్రతివిషయంలో ఒత్తిడితెస్తున్నదని, ఈ రద్దువిషయంలో కూడా ఆతనేదూజాన ట్రిపల్‌పైలును కదిలించి వుత్తరువులు వేయించివుంటాడని అవేశాలో ఒక పెద్దపుకారు లేవదీసింది. 'చక్రవర్తి' అనేవుద్యోగి ఇదటికి సంబంధించి ఆ 'శక్తి' రెండురోజుల ముందే కౌన్సిల్ రద్దునుగూర్చి చెప్పాడని ఒక మిత్రుడు మాతో వాదించాడు. లోతుగా విచారిస్తే అది గొప్పలుచెప్పుకోడమేకాని, అందులో వలువంత నిజంకూడా లేదని తెలిసింది, కమీషనర్ గారినడిగితే మాలకొండారెడ్డి సంతాపానికి కౌన్సిల్‌నమూనే కాన్ని 30 శేసితయుం 10-30 ఏర్పాటు చేయమన్నది కానేదని; 10-15 గంటలకు హైదరాబాదు నుంచి ప్రత్యేకదూత రద్దు అర్డరుముతెచ్చి తనచేతికిచ్చేవరకు, రద్దువిషయం తనకు తెలియనేతెలియదని

ఆయనన్నారు. దీన్నిబట్టి రెండురోజుల ముందే ఎవరికో తెలుసుననుకోవడం నమ్మతగింది కాదని మేము అభిప్రాయపడుతున్నాము.

అవసరమైన ఈ విషయానికి ఇంతగా ఇంత స్థలాన్ని వ్యర్థం చేశాము. వైస్ చైర్మన్ శ్రీ వివేకానందరెడ్డి



సూపర్ చైర్మన్

గూడూరు భాస్కరరామిరెడ్డి

వ్రతంచెడింది; ఫలితంపోయింది!

చైర్మను, ఆయన వర్గంపై అనేక ఆరోపణలతో ఇచ్చిన పత్రంపై ప్రభుత్వం విచారణ జరిపించింది. విచారణాధికారి సమగ్రంగా విచారణజరిపి, 70 లక్షల రూపాయలు నామినేషన్ పద్ధతిలో పనులివ్వకుండా, కాంట్రాక్టు పద్ధతిలో ఇచ్చివుంటే మునిసిపాలిటీకి 17 లక్షలరూపాయలు మిగిలివుండేవని వెల్లడిచేసినట్లు తెలిసింది. అంతే, శంఖుగోరోని తీర్థంగా పుచ్చుకొనివుంటే ఆ శేవం లేకుండా వుండేదని విచారణాధికారి భావమేమో?

—కొనవ 10వ పేజీలో

క్రొత్తసంవత్సర కానుక

మా వక్కపొడి డీలర్లకు ఈ క్రొత్త సంవత్సరం కానుకగా డీలక్స్ 1 కేజీకి 50 పొట్లములుగల పది పైసల ప్యాకెట్లు కానుకగా అడిగి తీసుకోవచ్చును. వ్యానులోగాని, మా సేల్స్‌మెన్ వద్దగాని అడిగి తీసుకోండి. 3-4-85 నుండి 27-4-85 మాత్రమే

నిర్మల నట్ పౌడర్ మ్యాన్యుఫాక్చరింగ్ కంపెనీ

ట్రంకురోడ్డు - నెల్లూరు.

INDIA'S MOST PRESTIGIOUS COMPANY NOW INTRODUCES

NEW PHX14

A Television from PHILIPS INDIA

The unique advantage of Electronic Tuning



Authorised Main Dealer

REDDY & REDDY

TRUNK ROAD, NELLORE. Phones: Off. 3666 Res: 5001

పురిణిలో పొలం అమ్మబడును

నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా పురిణిలో

షుమారు 20 ఎకరాల మాగాణి కలిగిరి రిజర్వాయరు పారుదల, 4 X 4 ఫిల్టర్ పాయింటు మోటారుతో, ప్రతి సంవత్సరం రెండవ పంట ప్రత్తి వేయబడుచున్న పొలము

— 8 H. P. ఫీల్డు మార్షల్ అయిల్ ఇంజను

—ఊరిలో ఇల్లు, ఇతర వసతులతో అమ్మబడును

వివరములకు :

పి. శ్రీనివాసులు

20/46 A, బాలాజీనగరు, నెల్లూరు-524 002

ఫోన్: 5944

R.V.M. High School

VENKATAGIRI

WANTED

1) Social Studies Graduate B.Ed.,
2) Secondary Grade Asst,
3) Telugu Pandit Grade II
4) P E T Grade I

with required qualifications apply to Correspondent with testimonials.

కావలి కబుర్లు

- "రాజకీయ చైతన్యంలో నెల్లూరు తర్వాత కావలే" - కావలి వేదికమీద గోపాలరెడ్డిగారి పాత జ్ఞాపకాలు
- అదేబావిలో రెండో యువతి శవం
- బస్ ప్రమాదంలో ఇద్దరి చావు

ఆత్మకూరు అభినందనలు

- "వెంకయ్యనాయుడు అసెంబ్లీటైగర్ అయితే, సుందరరామరెడ్డి కొవన సభ సింహం కావాలి!"
- ఏమి మాట్లాడినా, ఏమిచేసినా సంజీవరెడ్డికే చెల్లుతుంది!



గత 24 తేదిన శ్రీ వి. వి. రెడ్డి 1200 విలువైన గ్రంథాలకో కూడిన తనకున్న గ్రంథాలయాన్ని ప్రోగ్రెసివ్ యూనియన్‌కు బహూకరించినప్పుడు, ఆయన్ను సత్కరిస్తున్న కోవూరు జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ బావనపల్లి వెంకట సుబ్బయ్య, చిత్రంలో ఉన్నవారు ప్రోగ్రెసివ్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం. సుందరరావు, అగస్త్యరెడ్డి వెంకురెడ్డి.

కావలిలో గోపాలరెడ్డిగారి పాత జ్ఞాపకాలు

అనతికాలం పాతకాల్యర్థం అతనైనేం రూపాయల ప్రజలచే కలతో నిర్మించిన దేశభక్తులువ్యక్తుల దేశరాజ్ల తంగయ్య, శ్రీ తమ తమ్ముళ్ళ సుబ్బారామయ్యగార్ల రూపకలాలను కళాశాల తీర్థభవనంలో డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి 31 తేది ఆవిష్కరించారు. శ్రీ దొడ్ల కోదండరామ రెడ్డి అధ్యక్షత వహించారు.

కావలి పేరు వ్యక్తికి గోపాలరెడ్డి గారి మనసులో పాతజ్ఞాపకాలెన్నో కొంత కలుగా దొర్లిపడ్డాయి. బహుశా నెల్లూరుతప్పితే కావలిలోనే అధునాతన అమలు ఎక్కువేమోననుకుంటాము. స్వాతంత్ర్యోద్యమంలో నెల్లూరు తర్వాత రాజకీయచైతన్యం వెల్లివిరిసింది కావలిలోనేనన్నారు శ్రీ గోపాలరెడ్డి. ఆనాటిపెద్దల్లో ఓరుగంటి వెంకట సుబ్బయ్య, నాగనూరు రామశ్రీలు, తంగయ్య, సుబ్బారామయ్య ప్రభృతులు ప్రముఖులు. 1937 లో నేను బెజవాడ రామచంద్రారెడ్డిగారితో పోటీచేసినప్పుడు కావలిలో కామన్ ప్లాట్‌ఫారం ఏర్పాటు చేసింది శ్రీ సుబ్బయ్య; అదే నా మొట్టమొదటి ఉపన్యాసం. నేను తరువాతనే అన్నదమ్ముకాని, జైలుకు పోయినప్పుడు కాని దేశానికి స్వాతంత్ర్యం వస్తుందని కాని, రాజకీయంగా సాంఘికంగా వైజ్ఞానికంగా దేశం ఇంత పురోగమిస్తుందని నేను ఊహించలేదు.

ఈవిధంగా గోపాలరెడ్డిగారి ప్రసంగం, పాతసంగతులతో స్ఫూర్తిదాయకంగా, ఆసక్తిదాయకంగా సాగింది.

జవ్వార్ భారతి రెక్టార్ శ్రీ దొడ్ల రామచంద్రారెడ్డి సుబ్బారామయ్యగారిని

జిల్లా వార్తలు

శాలువతో సత్కరించారు. శ్రీ దీపాల రాధాకృష్ణమూర్తి వన్యావితుంద దొడ్డ తనాన్ని వ్యగ్గరించారు. వధానంతరం తమ్మని సంగీతం వినిపించిన మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ దాల్కిని, అంజాడి నృత్యం చేసిన కొమ్మిరెడ్ల బాలిక చిత్రను గోపాలరెడ్డిగారు మొమెంటోలతో సత్కరించారు.

శ్రీ శ్రీ. దేశభొట్ల తంగయ్య కుమారుడు శ్రీ కృష్ణమూర్తి నెల్లూరు నుండి వచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయనకు ఒక పూలమాలవేసి తండ్రిని గూర్చి ఆయన చేత రెండు మాటలు చెప్పించివుంటే ఎంత బాగుండేది అనే గుసగుసలు వినబడ్డాయి సభలో.

తిరుపతి తీర్థం చేస్కొన్నా శ్రీ దూరం గుంట భాస్కరరావు పెరుగుతున్న పట్టణ జనాభాకు ఈ భవనం చాలదని, దాన్ని విస్తరించవలసిన అవసరం వున్నదని చెప్పారు.

కావలి - అదేబావిలో రెండో స్త్రీ శవం!

వెంకటేశ్వర సినిమాహాలు వెనుక వున్న బావిలో మార్చి 8 తేదీ గుడిసెం రాగులమ్మ అనే వివాహిత యువతి శవం తేలింది; దానికేదో కారణాలు చెప్పి ఆత్మహత్యని తేల్చివేశారు.

మొన్న 28 తేది కుమారి పత్తెపల్లి శ్రీదేవి అనే ఇంటర్ రెండవ సంవత్సరం విద్యార్థిని శవం తేలింది. ఆమె తండ్రి సమితి టీచరుగా ఎక్కడో పని చేస్తున్నారు; కాపురం కోఆపరేటివ్ కాలనీ. వివాహ సంబంధంగా ఇంట్లో ఘర్షణపడి 21 తేది పుస్తకాలెత్తుకొని కాలేజికని బయలుదేరిందట అంతే; 28 తేది ఆ బావిలో అమ్మాయి శవం తేలింది. అమ్మాయి నోట్లో గుడ్డలు కుక్కబడి వుండటాన్నిబట్టి హత్యచేసి బావిలో పడవేసి వుంటారని అనుమానిస్తున్నారు.

రిపోర్టు లేదని పోలీస్ ఆ చెంతకు కూడా రాలేదు; పోస్టుమార్టెమ్ జరగలేదు ఆ అమ్మాయి బంధువులు దహన సంస్కారాలు జరిపివేట్టుంది.

హత్యగా వుండవచ్చునని అనుమానం కలిగినప్పుడు పోలీస్ ఉదాసీనంగా వుండిపోవడం విచిత్రంగావుంది. రిపోర్టు లేకుంటే ఒక పబ్లిక్ బావిలో తేలిన శవాన్ని గూర్చి తమకుతామై పట్టించుకోకూడదా?

రెండుశవాలుతేలిన అదేబావిలోని నీరు ఈనాటివరకు శుభ్రపరచకపోవడం విచారకరం.

కావలి బస్‌ప్రమాదం. ఇద్దరి దుర్మరణం

గత 24 తేది ఆత్మకూరునుంచి కావలికి వస్తుందిన ఎ. పి. ఎన్. 3368 బస్సు కావలికి తొమ్మిదిమైళ్లదూరంలో

—కొనసా 7 వ పేజీలో

నెల్లూరు చిన్నబజారులో
షాపురూమ్ అమ్మబడును
మంచి వ్యాపారకేంద్రమైన చిన్నబజారులో రాక్‌స్టోన్స్ ఎదురుగా మునిసిపల్ పాత డోర్ నంబరు 13/338 గంది, 18 అంకణములు స్థలంలో క్రింద కట్టబడిన అంకణములు, మిద్దెపై 7 1/2 అంకణముల కట్టుబడి గలిగివున్నది. దారికూడా కలదు. ఇంటి వెనుకవైపు వణకులవారివీధివద్ద కలుస్తుంది. (మార్కెట్ సమీపం)
ఇతర వివరములకు;
మజ్జిగ రంగారెడ్డి
22/168-7, బాలాజీనగర్ స్టీలుఫ్యాక్టరీ సమీపం
నెల్లూరు — 524002
లేక ఫోన్ నెంబరు 3964 నందు సంప్రదించవచ్చును.

వెబర్స్ మాంటిస్సోరి & ఇంగ్లీష్ మీడియం స్కూలు
(వెబర్స్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ యాజమాన్యంలో నడుపబడు సంస్థ)
8వ తరగతికి ప్రవేశ పరీక్షలు
నిర్వహించబడు తేది : 21-4-85
(ఉదయము 9-30 గం॥ నుండి మధ్యాహ్నము 12-30 గం॥ వరకు)
రిజిస్ట్రేషనుకు ఆఖరు తేది 18-4-85
ప్రవేశ పరీక్షలలో విద్యార్థుల జ్ఞాపకశక్తికి కాక సంగ్రాహక శక్తికి మాత్రమే ప్రాధాన్యత యివ్వబడును.
మా బోధనా పద్ధతులందు విషయ పరిజ్ఞానమునకు ప్రాధాన్యత యివ్వబడును. ప్రతి సంవత్సరము ఒక్కొక్క తరగతికి కలుపుచూ 12వ తరగతి వరకు కలుపబడును; వృత్తివిద్యకు ప్రాముఖ్యత. మంచి వసతులుగల లైబ్రరీ మరియు లాబొరేటరి. విజ్ఞాన కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధ. హాస్టలు వసతి గలదు. మేధాసంపత్తి కలిగిన్న, అవసరత కలిగిన విద్యార్థులకు కొందరికి ఉపకార వేతనములు యివ్వబడును.
మా ఉద్దేశము; దివ్య జీవితముకొరకే నిర్దేశింపబడినది.
సంప్రదింపులకొరకు! ప్రధానోపాధ్యాయిని
వెబర్స్ మాంటిస్సోరి & ఇంగ్లీష్ మీడియం స్కూలు
సుదర్శన మహల్, మూలాపేట, నెల్లూరు.
మిగతా తరగతులందు అడ్మిషన్లకొరకు రిజిస్ట్రేషను 15-4-85 నుండి 27-4-85 వరకు జరుగును.

PHONE : 6167



Rush!
BOOKING CLOSES ON 23rd April 1985
AT OUR AUTHORISED DEALER
Prami Auto
G.N.T. Road, Vedayapalam
NELLORE 524004
bajaj auto ltd
Value For money For years



Milage 70Km—Litre
1. Booking of bajaj M-50 Motor cycles and Auto Rikshas which opend on 8th April 1985 closes on 23rd April 1985
2. Aplications forms will be availale with the above dealer against cash Pament of Rs 5/- each.

WANTED Clerks, Accountants, Mechanics, Lady receptionist and Typist.

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

కావలి ఎన్నిక

పోటీలోవుంచేసి తొమ్మిదమంది రైనా, ప్రధాన అభ్యర్థులు ఇద్దరే; కాంగ్రెస్-ఐ కలికి యానాదిరెడ్డి, తెలుగుదేశం-ఎం.వి. నారాయణ.

తెలుగుదేశం అభ్యర్థి విషయం 3 తేది వరకు అనుమానంగానే వుండింది; నారాయణ గుంపెదెబ్బతినవాడుగానే వున్న ట్లున్నారు; పార్టీనాయకులు వరకుష తం పూనిపట్టేస్తున్నారు.

పోటీ తీవ్రంగానే వుండబోతుంది. కాంగ్రెస్ అభ్యర్థికి ఓటర్లమీద పరిపూర్ణమైన విశ్వాసముంది; కాని అధికార దుర్వినియోగం, హింస, భయోత్పాతం ఈ ప్రక్రియంతా దిగుమతవుతాయేమో ననేదే వారి సందేహం. అంతవరకువస్తే అందరూ తెగించుకోవలసిందే, అవకాశం కలుగజేసుకుండా ప్రశాంత వాతావరణంలో జరగడం వాంఛనీయం. భయపడేవారు ఉన్నాయకాబట్టే కావలి పోలీస్ స్టేషన్ అధికార్లను తాత్కాలికంగానైనా ఇంకో చోటుకు ఎందుకు మార్చకూడదు?

మార్క్సిస్టుల పెడమార్గం

మాలకొండారెడ్డి దారుణ హత్య ఆ పార్టీవారిని ఎంతగా కలచివేసివుంటుందో, దానివల్ల వారిలో ఎంతటి క్రోధాగ్ని రగుల్కొలిపి వుంటుందో ఎవరైనా అర్థం చేసుకోగలరు. కాని ఆ వుద్రేకంలో పెడమార్గం అవలంబించడాన్ని మాత్రం బుద్ధిమంతులైన వారు ఎవరూ హర్షించలేరు.

నెల్లూరు మార్క్సిస్టులు రాడికల్స్ ఏరివేత కార్యక్రమాన్ని తామే చేపట్టారట; దామరమడుగు, రేబాల గ్రామాలలో కాలేజీ కొందరిని పట్టుకొని వారి మంచి విజ్ఞానిని బయటకులాగి; వారిచేతనే ప్రజలముందు చెప్పించారట, ఆ రౌడీలు వారి పథకం ప్రకారం జక్కా వెంకయ్యను హత్య చేయడానికి ముందు కుట్రపన్నారట; అది సాధ్యం కాలేదట. రెండవ లక్ష్యం మాలకొండారెడ్డి అట; అందులో తాము విజయులమైనట్లు వారు వొప్పుకున్నారని మార్క్సిస్టులు చెప్తున్నారు.

వీరిచేత ఇవే మాటలు నెల్లూరు రెడ్డిగుంట రోడ్డులో మాలకొండారెడ్డి ఇంటి వద్ద ప్రజల సమక్షంలో చెప్పించడానికి ప్రయత్నం చేశారు కాని; ఎందువల్లనో ఆ కార్యక్రమం విరిగిపోవలసివుంది.

మాలకొండారెడ్డి హంతకులను పట్టివ్వడంలో, దర్యాప్తులో మార్క్సిస్టులు పోలీసుకు తమ సహాయ సహకారాలను పూర్తిగా అందివ్వవచ్చు. అంతేకాని స్వతంత్ర దర్యాప్తు ప్రజాకోర్టుల పద్ధతిలో ముద్దాయిలనేవారిచేత చెప్పించడం, చట్టాన్ని తాము హస్తగతం చేసుకోవడం ప్రమాదకరం. తమపార్టీ రెండు రాష్ట్రాల్లో అధికారంలో వున్నదని, తమ నాయకుడు జక్కా వెంకయ్య రాజ్యాంగబద్ధమైన శాసనసభ్యుడనే విషయాన్ని ఈ మిత్రులు మరచిపోకూడదు.

ఎక్కువధర కావాలి-
కొనుగోలు కేంద్రాలు కాదు;

రైతులు మొంగొలుకు ఎక్కువధర అడిగితే ఫుడ్ కార్పొరేషన్ కొనుగోలు కేంద్రాలను ఎక్కువచేసింది, నెల్లూరు జిల్లాలో రెండు, కోవూరు-పేర్నాటి గొలగమూడి, రాజుపాలెం, కాకుటూరు, మద్దూరుపాడు (కావలి). అల్లూరు, ఇందుకూరుపేటలలో కొత్తగా కేంద్రాలు తెరిచారట, అయాప్రాంతాలవారు తమ ధాన్యాన్ని తమ రవాణాఖర్చుతో ఆ కేంద్రాలకు తీసుకపోతే, తమ పరిమాణాలను పరీక్షించేసి, కొనటంపోను కొంతసొమ్ము రైతుచేతిలో పెడతారట. ఎఫ్. సి. ఐ. కేంద్రాలకు తీసుకపోవడమంటే తిరుక్షవరమే, మద్దతుధరకూడా రాదు;

మనకు మొలగొలకు శ్రేష్ఠమైనరకం; ప్రభుత్వ దృష్టిలో అది సామాన్యరకం; అంటే 2608, ఎమర్జెన్సీలతో సమానం; వారికి ఐ.ఆర్.20 నాణ్యతకు, ఐ.ఆర్.50 అతినాణ్యతరకాలు; మనకు తగ్గుతకాలు. ఈ అన్యాయం పైరొంగాలి; రైతుకు తనధాన్యాన్ని బయట ధరవున్నచోట అమ్ముకునే అవకాశం కల్పించాలి, ప్రభుత్వ మద్దతుధరకంటే మార్కెట్ ధర ప్రస్తుతం తక్కువగాదు; మొలగొలుకు మద్దతుధర రూ1180అయితే మార్కెట్లో రూ 1220 వరకు వుంది.

సంక్షిప్తంగా...

❖ జిల్లాపరిషత్తు బడ్జెట్ 10 కోట్ల 74 లక్షల 2 వేలు ఆదాయం; ఖర్చులుపోను లోటు 35 లక్షల 250 లు. సభ్యులు చర్చలేకుండా బడ్జెటును ఆమోదించారు. ఇతర అంశాలలో మాత్రం మంత్రులిద్దరిని వదలి కలెక్టరును దులిపెట్టారు, పాపం, అన్నిటికీ ఆమే.

❖ వెంకటాచలం సమితికి ఇంచార్జి అధ్యక్షులే రాక తప్పింది; రామకృష్ణారెడ్డి ఎం. ఎల్. ఎ. గారు, ఇంచార్జి అధ్యక్షుడుగా సైదాపురం సర్పంచ్ శ్రీ లక్ష్మం నియమించబడినారు, సిబ్బంది నుంచి ఇంతకాలానికి హాయిగా వచ్చింది, సూళ్ళూరుపేట అధ్యక్షపదవి తండ్రినుండి తనయుడు రామచంద్రారెడ్డిగారికొచ్చింది

❖ నవనాగరిక నగరసంకేతమైన 'టెలెక్స్' సౌకర్యం నెల్లూరులో లభించింది, 1 తేది తెలికం డైరెక్టరు శ్రీ ముఖర్జీ 20 లైన్ల టెలెక్స్ ఎక్స్చేంజిని స్విచ్ఆన్ చేశారు, ప్రస్తుతానికి టెలిగ్రాఫ్ ఆఫీసులో ఒక పబ్లిక్ టెలెక్స్‌ను తెరిచారు.

❖ వేమ్మిగార్డైన - లారీ డ్రైవరు ఎల్లిసెని సుబ్రహ్మణ్యం (22) ఎదురింటి పదహారేళ్ళ యువతి వీరజతో ఏప్రిల్ 26 తేది లేపుకపోయి కాపురం చేస్తున్నాడట. డైరెం ఎస్. ఐ. శ్రీ ఆర్. జి. నాగరాజు వారిని భద్రంగా నెల్లూరుకు తెచ్చి, 3 తేది కోర్టుద్వారా రిమాండుకు పంపారు.

ప్రేమ, ప్రేమ... పదమనతోనంబంధం లేకుండా ఈ పిచ్చి పెరిగిపోతున్నది.

❖ వ్యాపార ప్రముఖులలో దుర్మరణం పాలైన గాలి గోపాలరావు సంతాపసభ 27 తేది మర్చంట్స్ అసోసియేషన్ యజమాని శ్రీ ఎస్. మోహనరావు అధ్యక్షతన జరిగింది, శ్రీయుతులు ఎం. ఆర్. ప్రసాద్, పాదా వెంకటసుబ్బయ్య, వి. కేశవయ్య, ఆర్. బి. వర్తిప్రసాద్ రావు, వెంకటనారాయణ ప్రభృతులు గోపాలరావు స్నేహశీలత్వాన్ని కొనియాడుతూ, అతని మరణం గోడిగ్రుడ్ల వ్యాపార రంగానికి తీరని నష్టం అన్నారు.

❖ ఇంగ్లీషుమీడియం స్కూళ్ళలో మంచి పేరుపొందినవాటిలో ఒకటైన సెంట్రల్‌స్కూలు ద్వితీయ వార్షికోత్సవం 23 తేది సెంట్రల్ బ్యాంకు ఆవరణలో ఎం. ఎల్. ఏ. శ్రీ కె. వి. సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగింది, కరస్పాండెంటు శ్రీ కె. ఎస్. రావు గడ్డినాయుడు వున్నట్లున్నారు. దర్శకుడు. 'ఉదయం' పాలకనూరి నారాయణరావు, ఎం. ఎల్. ఏ. గంగాధరం. డి. ఇ. ఓ. మస్తానరెడ్డి వగైరా ముఖ్యులందరిపై ఒకవేదికమీద చేర్చి స్కూలుకు వారి శుభాకాంక్షలు పొందారు.

నెల్లూరు బజారు

మొలగొలుకులు	పాతవి	1400-00
,,	(క్రొత్తవి)	1300-00
మసూరి		1600-00
ఐ. ఆర్. 20		1225-00

కావలయును

అనుభవము వున్న సేల్స్‌మేన్ కావలయును.

మంచి జీతము యివ్వబడును

సుదీనా వాచ్ కంపెనీ

HMT & ALLWYN ఏజెంట్ సర్వీస్

ట్రంకురోడ్డు : : నెల్లూరు.

రుచికి శుచికి

హోటల్ మంజు A.C.

జొన్నలగడ్డవారివీధి - నెల్లూరు.

వెజిటేరియన్-నాన్ వెజిటేరియన్ మీల్స్

మా స్పెషల్ అయిటమ్స్: జింజర్ చికెన్, చిల్లీ చికెన్, మొగ్లాయ్ చికెన్, టమేటా చికెన్, చికెన్ కబాబ్, మలబార్ ఫిష్; సాగ్ చికెన్

సాయంత్రం హోయిగొలిపే రూఫ్‌గార్డెన్.

డాక్టర్ సి. రాధాకృష్ణ

ORTHO DENTIST BANGALORE

ప్రతి నెల నెల్లూరు వస్తున్నారు

వలువరుస హెచ్చుతగ్గులను సరిచేసే నిపుణులైన దంతవైద్యులు బెంగుళూరుకు చెందిన డా॥ సి. రాధాకృష్ణ నెల్లూరులో రోగులను చూసెదరు.

ఏప్రెల్ నెల 12, 13, 14 తేదులలో వస్తారు.

వీరి సలహాను పొందగోరువారు ఈ క్రిందిచోట కలుసుకోవచ్చును.

డా॥ జి. కొండారెడ్డి

దంతవైద్యుడు (డాక్టర్ రామచంద్రారెడ్డి అనువర్తి ఎదురుగా)

నెల్లూరు - ఫోన్ : 5275



15 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

హోటల్ మురళీకృష్ణ

మద్రాసు బస్టాండు - నెల్లూరు-524 003



మా మురళీకృష్ణ 15 సంవత్సరములు పూర్తిచేసుకొని 16 వ సంవత్సరములో అడుగిడుతున్న శుభసందర్భములో మా మురళీకృష్ణను ఆదరించి, అభిమానించిన మిత్రులకు శ్రేయోభిలాషులకు నెల్లూరుజిల్లా ప్రజలకు మా హృదయపూర్వక శుభాభివందనములు.

జి. గోపాలయ్య

దేవుడు 'హెల్ప్' చేయవలసిందే!

కొల్లాపరింది, బుర్రా విల్లమ్మ (60), వన్నెండ్రేళ్ళ పిల్లవాడొకడు మరణించారు. రైల్వేడు శ్రీరాములు గాయపడ్డారు.

రాపూరు డాక్టరు

విస్వార్థపైన, అదక పూర్వకమైన, మానవత మూర్తీభవించిన సేవతో రాపూరు ప్రజలకేకాక, చుట్టుప్రక్క గ్రామస్థులకు అత్యంత ప్రేమపాత్రులైన గవర్నమెంటు ఆస్పత్రి డాక్టర్ ఎ. వి. జి. కృష్ణమూర్తి పిడుగుపాటు అనంతరం తిరుగా రాపూరు ఆస్పత్రికే బదలీ చేయబడడం ప్రజలకు ఒకవండుగలా వమానమైంది.

డాక్టర్ కృష్ణమూర్తి ప్రజల పై ప్రేమాభిమానాలను మరింతగా పెంచుకోగలరనే ఆశిస్తాము.

డాక్టరు శాసనసభ సింహం కావాలి!

ఆత్మకూరు ఎం. ఎల్. ఎ. డాక్టర్ సుందరరామిరెడ్డిగారికి వన్మానాల వరంపర ఎడతెరిపి లేకుండా జరుగుతూ నే వున్నాయి. వరలు, పుష్పహారాలు, వన్మానాలు ఆయా పూళ్ళకో దీపావళి వండుగలా వుంది. ఈ పుష్పహారాల్లో శ్రీ ఆనం వంజీవరెడ్డి కూడా పాల్గొంటున్నట్లుంది.

20 తేది వమితి వమావేశం వంద ర్భంగానే ఆత్మకూరులో వర్పంచ్ లందరూ కలిసి శ్రీ ఇందూరు యానాదిరెడ్డి అధ్యక్షతన డాక్టర్ను ఘనంగా వన్మానించారు. బొంగూరు ప్రెసిడెంటు శ్రీ జలగాని రెడ్డి స్వాగతించారు. గుంపర్లపాడు నరసారెడ్డి, యానాదిరెడ్డి, మురగళ్ళ శేషయ్య ప్రభృతులు డాక్టరును అభినందిస్తూ, వెంకయ్యనాయుడు ఆ పెంట్రీ ప్లైవర్ అయితే డాక్టరు సుందరరామరెడ్డి శాసనసభ సింహం కావాలనే ఆకాంక్షను వెలిబుచ్చారు.

22 తేదీ డాక్టరు వ్వగ్రామం బట్టే

జిల్లా వార్తలు

(6 పేజీ కొనసా)

పాడులో వన్మానం. "ఆ వైభవం వర్ణనాతీతం" అంటున్నారు మానిటేలిగ; అనేకులు అయిపోయినట్లున్నారు. నేత్రపర్వమైన పుష్పకవిమానం ఆట; అందులో సుందరరామరెడ్డి, వంజీవరెడ్డి, నెల్లూరు ఎం. ఎల్. ఎ. కె. వి. సుబ్బారెడ్డి, వి. వి. కృష్ణారెడ్డి చంద్రశేఖరనాయుడు, ఇందూరు యానాదిరెడ్డి....ఇంకెందరెందరో, అందరూ సుఖాసీనులైనారు.

వరకు శ్రీ పెంచలురెడ్డి స్వాగతించారు; శ్రీ సుబ్రహ్మణ్యంరెడ్డి వమన్వయించారు, ప్రజల ఆనందం, 'పుష్పవిలావం' (అంటే పూలహారాలకు లెక్కలేదన్నమాట) అపూర్వం.

ఇక్కడ వరకూ ఆనం వంజీవరెడ్డి గారి బలపరంపరదా పుంటి, 'ఉదయం' వత్రికచూస్తే రామారావు, 'జమీన్‌రైతు' వత్రికవదివితే జనార్దనరెడ్డి కనపడుతుంటారట, అది అభిరాలాపిణం! ఆ రామారావు ఎవరోకాదు, 1983 లో తన 'కుటుంబ ప్రతిష్ఠకాపాడిన' అనాటి వైభవమాను; ఆ జనార్దనరెడ్డికూడా కొత్తవా కాదు-తనకు అదేశ్యపాలు ఎం. ఎల్. ఏ. కొన్నేళ్లలో ఊరూరో పెటిన 'తమ్ముడు జనార్దన్', ఆ వత్రికలో ఎప్పుడూ కనబడే అటువంటి వాళ్ళు ఇప్పుడు కనబడకపోతే ఎవనివి వత్యముగానుండి, అదే యోజనవర్గంలో, అదే కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ సుందరరామరెడ్డికి వ్యతిరేకంగా, తెలుగుదేశం అభ్యర్థికి బహిరంగంగా నిరసించిన తారం వత్తి వ వి కే పి వ ఈ వంజీవరెడ్డి ఈనాటి కాంగ్రెస్ విజయోత్సవ వేదిక ఎక్కడం-ఆయనకే తగింది, ఆయనకే చెల్లింది!

కొత్తపాళెం కాలనీ

గుంటూరు-గ్రామపునర్నిర్మాణసంస్థ ప్రభుత్వ వహాకారంతో ఇందుకూరుపేట తాలూకా కొత్తపాళెంలో బలహీనవర్గాల వారికి నిర్మించిన 40 ఇండ్ల కాలనీకి అడిషనల్ ఎస్. పి. శ్రీ ఎస్. కె. వి. గోపాలావారి గత 19 తేదిన ప్రారంభోత్సవం జరిపారు, సంస్థ డైరెక్టరు శ్రీ ఎం. కె వింకీ, పశ్చిమజర్మనీనుండి వచ్చిన మిస్ మేరియా ప్రభృతులు ఈ శుభకార్యక్రమంలో పాల్గొన్నారు.

ఇవి ఒక్కొకటి సుమారు నాలుగు అంకణాల ఇళ్ళు; ఒక్కొదానికి ఖర్చు రూ 14000; ఇందులో ఆరువేలు ప్రభుత్వం, ఎనిమిదివేలు గ్రామ పునర్నిర్మాణసంస్థ భరించాయి; ప్రభుత్వం ఇచ్చినదానిలో అప్పు వడ్డీ కూడా వుంటుంది. గ్రామ పునర్నిర్మాణసంస్థ గంగపట్నం పట్టపుపాళెంలో 184 ఇళ్ళ నిర్మాణం పూర్తిచేసింది; ఇంక 12 నిర్మాణంలో వున్నాయట. కొడుటూరు వట్టపుపాళెంలో 80, కోదూరు మజరా ముత్యాలతోపు లో 62 ఇండ్లు నిర్మాణంలో వున్నాయట, కొత్తపాళెం నే మరో 80 ఇళ్ళనిర్మాణం చేపడతారట.

గ్రామ నిర్మాణసంస్థ కృషి ప్రశంసనీయంగావుంది. కొత్తపాళెం వభలో జిల్లా ఫీల్డు కోఆర్డినేటరు శ్రీ కొండరాయుడు శ్రీ అల్లీ సాహెబ్, శ్రీ ఎస్. సుబ్బయ్య మాట్లాడారు.

ఇస్కపల్లి హెల్పరు

కోవూరు తాలూకా ఇస్కపల్లి విద్యుత్ శాఖ హెల్పరుమగార్కి 600మంది వంత కాలంలో ఒక నిర్వాకం వచ్చింది. లైట్లు వెలగడంలేదట; ట్రాన్స్‌ఫార్మరు, స్తంభాలలో ఫ్యూజు పోయినా గతిలేదట; తీగలు తెగి వ్రేలాడుతుండినా దిక్కులేదట; హెల్పరుగారి దర్శనమే దుర్లభమట; పాతపాటున దొరికినా కట్నకానుకలు లేనిదే జవాబుకూడా చెప్పడట; వర్ వంచ్‌కు మొరపెట్టుకుంటే నేను నిస్సహాయుడ్ని అంటాడట; ఇక మమ్మల్ని ఏమిచేయమంటారు అని ప్రశ్నిస్తున్నారు వాళ్ళు.

అయ్యల్లారా! వర్వంచే కాదు, హెల్పర్లు, లైన్‌మెన్లు వంబంధించిన సూపరింటెండింగ్ ఇంజనీరుకూడా నిస్సహాయుడే! చెప్పుకోడానికి ఇక మిగిలి వుండేది దేవుడొక్కడే! మీరు ఆయన 'హెల్ప్' కోరవలసిందే!

DUTY DISCIPLINE DILIGENCE

Child is never a child for all time.

Environment prevails over genes.

Entrust your children to us to mould their character and to secure their future.

Expose your children to systematic Training and expert Guidance.

We don't coach them, but teach them

We make them self-dependent and open their minds to evergrowing knowledge

